The First Telugu Bi weekly in Andhra Desa The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదారాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౨-౦-౦
అర్ధ ,, ,, ౧-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) SATURDAY 31 12-32

ఒకవారము తరువాత ప్రాతప్రతికకోరినా వెలకు ... లే

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ పుష్య శు॥ ౪ శనివారము ౨౫-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౯౨

ధర్మశాస్త్రాలుఒప్పుకోవూ?

(కీ॥ వెం॥ కృష్ణమాచార్యులుగారు)

శ్రీరామానుజులవారు ,,ధనుర్దాసు'' అను నొక శూద్రుని స్నానంచేసి వస్తూదారిలో ముట్టుకుచేవారు. ధర్మశాస్త్రాలు యెరిగినవారు, శిష్టులు, గొప్పమతకర్తలు, యీ విధంగా స్నానంచేసి జంతపాలు చెయ్యటానికి సిద్ధంగావుంటూ శూద్రస్పర్శ చెయ్యటం యెల్లాతధర్మం. ఇది ధర్మశాస్త్ర సమ్మతి మనిపించుకుంటుందా? ధనుర్దాసుడు గొప్పభక్తుడుకాను, గొప్ప విద్యాసంపన్నుడుకాడు, పట్టి భార్యాలోలుడు, ప్రపంచంలో యెంగులోనూ జనుగానటువంటి కాముకుడు. అల్లాటి ధనుర్దాసుని గొప్ప భక్తుడుగా మార్చారు. ఈవిషయమై శిష్యులు చాలాకోపంతో రామానుజులవారిని అవజ్ఞ యేమి చెప్పారు? ఎవరికి స్వగ్గా ఉంటాయో, యెవ్వరికి పరమేశ్వరునియందు, పరమేశ్వరుని భక్తులయందు, గురువులయందు భక్తి వుంటుందో వాడే శ్రీవైష్ణవుడని నిష్కపటంగానూ, నిస్సందేహంగానూ జవాబు చెప్పారు.

,,మారనేరనంబి'' అనే వొక పంచమభక్తునకు రాచపుండువేసి బాధపడుతూంటే శ్రీరంగదేవళంలోని స్వామి తీర్థముతో అరణ్యాన్నికడిగి శ్రీరంగేశ్వరప్రసాదాన్ని తినిపువుకు వేశ కట్టుకట్టుతూ పరిచర్య చేశారు. యిదేమిటి? యిదెంఘోరం అండీ పంచములని చూస్తే యిప్పటికాలపు ఘాతుకాలు. ధర్మశాస్త్రవేత్తల మనుసనేవారు పక్కావుపే పరుగు లంకించు కుంటూంటే, విశిష్టాద్వైత మతస్థాపకులైన యతిరాజుయొక్క గురువుగారు, దగ్గిరకివెళ్లి స్పృశించి రణం కడిగి మందు వెయ్యటమా! పంచములను ముట్టకోమని యేశాస్త్రంలో వుందని శిష్యులకి సెచ్చచెప్పాలని యీయనవృద్ధేశం. సరే అంతటితో సరిపోయిందా. ఇల్లాగె అరణ్యంలో మారనేరినంబిగారు పరమపదించారు, ఆయనకే దహన సంస్కారం వర్గపోలన్ని పెరియనంబిగారు జరిగించారు. పెరియనంబిగారి శిష్యులు యిల్లాటి లోకవిరుద్ధం చేశారేమిటని అడిగినట్టుపటికి పెరియనంబిగారు ,,జటాయువును రఘుపతుడు సంస్కారం చేశారు, విదురునకి ధర్మరాజుగారు దహన సంస్కారం చేశారు. నేను శ్రీరామునికంటె, ధర్మరాజుకంటె గొప్పవాడినికాను, మారనేరినంబి జటాయువుకంటే, విదురుడి కంటే తక్కువవాడు కాడు'' అని శలవిచ్చారు. శిష్యులు, భాగవతోత్తములు అంతా కట్టుకట్టి పెరియనంబిగారిని బహిష్కరించారు. తర్వాత వొకనాటి వుత్సవ సందర్భంలో పెరియనంబిగారి కొమార్తె శ్రీరంగనాథుడిని నిలవబెట్టి, పరమభాగవతోత్తములైన నా తండ్రిని బహిష్కరించడం న్యాయమా! మా తండ్రిగారి వెలితీర్చి కానీ నొకడుగైనా కదలొద్దని ప్రార్థించింది. అప్పుడు శ్రీరంగనాథుడికి కోపవచ్చి ఒక్కడుగైనా కదలలేదు. వైష్ణవోత్తములంతా నంబిగారికి బ్రహ్మరథంపట్టి, సన్నిధికి తీసుకువెళ్లారు. మాహాహా! ధర్మశాస్త్రప్రకారం మాలవాళ్లని స్పృశించ

దెం. పరిచర్య చేయడం వగైరాలన్ని నిరుద్ధాలని శాస్త్రవేత్తలు, శిష్టాచారపరాయణులు యేకరువు పెడుతూంటే శ్రీరంగనాథుడు కూడా పంచములని స్పృశించడం వగైరాలు న్యాయమని స్పృశించిన వారిని తీసుకోస్తేగాని నేను కదలనని శాస్త్రవిరుద్ధంగా ప్రవర్తిస్తూంటం యేం న్యాయమో? పెరియనంబిగారు అవిషయములో యింకా యెట్లా సమర్థించారో మాడండి. ,,శాంతం దాంతం, జితక్రోధం జితాత్మానం జితేంద్రియం । తమహం బ్రాహ్మణం మన్యే శేషాశ్శూద్రా ఇతి శ్రుతిః॥ నజాతిః పూజ్యతే రాజన్ గుణాః కల్యాణకారకాః చండాలమపి వృత్తస్థం తందేవా బ్రాహ్మణం విదుః॥ మన్యుస్తోషా చ సామాన్యం దమమన్యం యేనరా । నరకేష్వపి తాన్ నరకకోటిరి సంస్థితాః । చండాలమపి వృత్తస్థం వామశ్రేత బుద్ధిమాన్ । అవను శ్యపతిత్యేవ శారదే నరకే నరః॥ భారతం ఉద్యోగపర్వం ౧౧౫ అధ్యాయం. సర్వవర్ణేషు తేశూద్రా యేహ్యభక్తా జనార్దనే॥ పద్యోగపర్వం" నం స్నవం

మన పెద్దలు. పూర్వాచార పరాయణుల మనుకోను వారు, ధర్మశాస్త్రవేత్తల మనుకునేవారు చెప్పే శాస్త్రవచనాలు వగైరాలు వింటున్నాం. అందులో తమామూధర్మశాస్త్రాలు వొప్పుకోవు. శిష్టాచారం కాదంటున్నారు. శిష్టులు మత ప్రవర్తకులైన రామానుజులవారి గురువుగారు యెట్లా ఆచరించారో, యెట్లా సమాధానము చెప్పారో మాడండి. శ్రీరంగేశ్వరుడు అమాయకులైన నంబిగారి శిష్యకోటికి తగినట్లుగా చేశారు. ఈసందర్భాలన్నిచూస్తే. నిజంగా భగవంతుడికి పూర్వపు మత ప్రవర్తకులకి కూడా పంచమజనోద్ధరణం అంటే చాలాయిష్టమని తోచకమానదు. ఇప్పటి శాస్త్రవేత్తల వాదం నిర్మూలమైందని తెలుస్తూంది. మనమింకా కర్తలు చెప్పినట్టు ఉండటానికి గాని పోగొట్టికి మనమేయిప్పుడు మనంకూడా చాలా అపచారం చేశాం. యే చేసిగనంతుడు అస్పృశ్యతా నిర్మూలనానికి యీ దేశంలో నిజంగా గాంధిగారై పుట్టి ఆ టువంటివారు అవతల తిరమెమ్యడానికి ప్రయత్నిస్తున్నాడన్న మాట.

ఈ సందర్భాలకి మన యిప్పటి శాస్త్రవేత్తలు. ఆవన్నీ నిజమే. పంచముల్లో అంతటి దృఢభక్తులుండేవారు కాబట్టి పూర్వులు అలా చేశేవారు, అల్లాటి దృఢభక్తులు యిప్పుడుంటే మనమూ వాళ్లని దూరంగా వుంచుమంటామా! వాళ్ళల్లో అల్లాటి వాళ్ళెలావాలో మనలో రామానుజులు, పెరియనంబి, శంకరాచార్యులు అంతటి మహాపురుషులూ లేరు అంటారు ఇందుకు సమాధానం పెరియనంబిగారు శిష్యులకు చెప్పిందే. ,,వారికి తగిన బోధ" అన్నట్లు యెవ్వరికి తగినట్లు, అప్పుడల్లా చేసిన వారుంటూనే వుంటారు.

పెరియనంబిగారు ఆ మారినేరినంబిగారికి పరిచర్య చేశారంటే సర్వభూత తయాత్వం శాస్త్రాలు బోధిస్తున్నాయి కొన్ని. వెళ్ళి ఆయనకి పరిచర్య చేసి వచ్చి, స్నానం చేసి, యజ్ఞోపవీతం నిర్మాణం చేసి యేదో సంస్కారం చేసుకున్నారని పూర్వాచార పరాయణులు చెప్పవచ్చు. మారినేరి నంబిగారు పరమపదించిన తర్వాత అమాంతంగా వెళ్ళి దహన సంస్కారం చేశారే! ఈయన కేమి! అయితేనేమి? యేశాస్త్రం వొప్పుకొందని యిల్లాటి పని చేశారు? ఆయన వెళ్ళి బహిష్కారం చేసినట్టి శాస్త్రవేత్తలు బహిష్కరించారుగా. మళ్ళీ పెరియనంబిగారిని తీసుకొస్తే గాని నేను కదలను శ్రీరంగనాథుడు చెప్పటమేమిటి? పూర్వాచార పరాయణులైన శాస్త్రవేత్తలకి కోపం వస్తుందేమోనని అనుకోవటంలేదా. దీనికి పూర్వాచారపరాయణులెలా సమాధిస్తారు ,,అసాధ్యమైన సంస్కారేణ, కోటిదేయాన్ఫలం లభేత్" అనేసిదాంతాన్ని అమలు జరిపారు కొబట్టి. అపుడప్పుడు భగవంతుడు అయం లోకి, భాగవతోత్తముల యిష్టలోక కల్యాణమనేకాబట్టి పెరియనంబిగారిచేత జందెమ్యులు పట్టి తీసేయించేసి. అయ నిల్లో అలుంటారు కలిపోయి భగవంతు డెటూరా?

ఇప్పటి మనశాస్త్రవేత్తలు నేమి భగవంతుడు శాస్త్రవేత్తలని పెచ్చపెరిగినవారు ఇటి చూసిటూరా అల్లాటి భగవంతుడు. యేందుకోసం తంచేది. ,,తిరుప్పాణియాళ్వార్" వను నోకమహానుభావుడు, పరమపవిత్రమై దిన్నె. రంగనాథు దివ్యమూర్తిని చూసి సంపడిపోయారు. ధర్మశాస్త్రవేత్తలు భాగవతోత్తములు అన్నిటి శ్రీరంగక్షేత్రాన్ని నా పాపాలతో యేపాడతానని. కావేరి ఒడ్డున కూర్చొని పాటలు పాడుతుండేవారు భగవంతుని గుణగానం చేసుకుంటూ. ఆయన్ని తీసుకొస్తాననీ లోకసారంగ మునిని వైష్ణవ భక్తుడిని పంపించాడు రంగనాథుడు. శ్రీరంగనాథుడు మిమ్మల్ని తీసుకురమ్మన్నాడని, నేను వచ్చాను. ఆ మీరు దేవాలయానికి రండి అని. నేను పంచముణ్ణి శ్రీరంగాన్ని నా పాదాలతో తొక్కనని అంటుంటే ,,కాదు స్వామి" మీరు నా భుజాల మీద యెక్కండి అని యెత్తుకొని తీసుకువచ్చారు. ముని భుజాలమీదెక్కి వచ్చి, ఆయన పరమపదించారు. మన పూర్వాచార పరాయణులు శాస్త్రాలు ఒప్పు

శ్యతా నివారణ [illegible] ప్రవేశాన్ని కొప్పుకోవు అని చెపుతూంటే [illegible] భగవంతుడికి [illegible] యుండా రు మిటే, గుళ్లోకి తీసుకురమ్మనటానికి. ఇప్పటి సనాతనధర్మ పరులు, నిజంగా ఆకాలంలో వుంటే నిజంగా భగవంతుడిని [illegible] ధర్మ [illegible] పంపించివుందురని కుంటాను.

కాబట్టి సందర్భాలన్నీ బాగా ఆలోచిస్తే అస్పృశ్య తా నివారణానికి శాస్త్రాలు, పూర్వాచారాలు తప్పునంటు యి. భగవంతుడు కూడా తన బిడ్డలైన ౭ కోట్ల జనాన్ని వృద్ధి పొందటానికి ప్రోత్సహించటాడు. దిగ్విజయంగా అస్పృశ్యత నిర్మూలంబయి దేశం సుభిక్షరగా వుంటుంది. [illegible]

నాందేడు దౌర్జన్యము

ఒక్క బ్రిటిషు సబి ఇన్స్పెక్టరు చచ్చుట
ఇద్దరు పోలీసులకు గాయము తగులుట.

లాహోరు పోలీసులకు ఒక్క బందిపోటుదొంగ లగుంపు నాందేడుకు పోయెనని తెలిసెను. ఈసమాచారము కొద్దిరోజులక్రిందట "నానా—నానా సాహేబు బాంబు కేసుల" సంబంధముగా [illegible] యుపడిన ఒక్కనివలన దెలిసెను.

ఈగుంపులో పదహెనిమిది మంది యుండిరి. వారిలో ఒకడగు జగ్గు అనువాడు మానసన్యాసుడు. అతడు నయాకోటవద్ద అరెస్టుచేయబడి నిర్బంధింపబడెను. అయినను తప్పించుకొనిపోయెను. అంబాలా జిల్లాకు చేరిన శాంతాసింగు మాల్వి అనువాడు వారిలో మరియొకడు. హత్య, బందిపోటు, నానా—నానాసాహేబు బాంబుకేసుల—ఈ కేసుల సంబంధములలో పోలీసులతనిని పట్టుకొనగోరియున్నారు. ఇతడు నాందేడు గురుద్వారములో దాగియున్నాడని పోలీసులకు దెలిసెను.

వెంటనే సబి ఇన్స్పెక్టరగు సిద్దికిమహమ్మదున్ను కొంతమంది పోలీసు కానిస్టేబులున్ను అతనిని అరెస్టుచేయుటకు పంపబడిరి. సిద్దికి మహమ్మదు సహాయమునకు నియమించిన నిజాముగారి పోలీసులతోను, గురుద్వారముయొక్క పరిసరములందే [illegible] తోటిస్నకూడి శుక్రవారం ౧౬ వ తేదినాడు నాందేడుకు పోయెను. వారు గురుద్వారముచేరి కొంతదో గాని వెంటనే సోదిస్తె మూడు బాంబులు ఒకరివాల్వరు గుండును శాంతసింగుపక్షమువారు ప్రయోగించిరి. సిద్దికి మహమ్మదు వెంటనే చచ్చెను. లాహోరునుంచివచ్చిన కరీంసింగు అను పోలీసుకు ప్రమాదకరమైన గాయమేర్పడెను. బాంబు పేలినప్పుడు మరియిద్దరు పోలీసులకు చిన్న గాయములయ్యెను. వెంటనే యేర్పడిన గందరగోళములో శాంతసింగు తప్పించుకొనిపారిపోయెను. వారిస్నేహితులనుకొనబడు మరియిద్దరు అరెస్టుచేయబడిరి. శాంతసింగును పట్టుకొన్నవానికి ౧౦౦౦ రూ. లను బహుమానము, ఒక్కొక్కరిని పట్టుకొన్నవారికి ఆయిదేసివందల రూపాయలును బహుమానమీయబడునని పంజాబు ప్రభుత్వము వారు ప్రకటించిరి.

గాయపడిన పోలీసులిద్దరు ఆసుపత్రిలో నున్నారు. అచ్చటవారి స్థితి బాగగుచున్నది. సిద్దికిమహమ్మదుగారికి శనివారమునాడు ముసల్మానుల జరుపవలసినటువంటి అంత్యక్రియలు జరిగెను. మహా ఘనతవహించిన నిజాం ప్రభుత్వమువారు కూడ [illegible] పోయినవారి జాడ తెల్పినవారికి మంచి బహుమతి నిచ్చెదమని ప్రకటించినారు.

—

అనుకున్న వాడు అరెస్టుచేయబడుట

హైదరాబాదు (దక్కన్) ౨౭ డిశంబరు:—

డిశంబరు ౧౬వ తేదినాడు నాందేడులో జరిగిన కల్లోలములో లాహోరు పోలీసు సబిఇన్స్పెక్టరగు సిద్దికిమహమ్మదున్ను మరియొకడు పోలీసు ఆఫీసరున్ను చంపబడియుండిరి. ఆసందర్భమున నైజాము పోలీసుల జైళ్ళకర్రుజారలగు జె. ఆరంస్ట్రాంగుగారు వెంటనే గట్టిప్రయత్నములు చేసినందున, కావలసిన నాథాసింగు అను బందిపోటు దొంగ ను అతనితోడివారును మధ్యరాష్ట్రములలో మాలిగిను ప్రదేశమందు చిక్కిరి. అచ్చట అకోలాపోలీసులచే అరెస్టుచేయబడిరి.

అరెస్టుచేయునప్పుడు నాథాసింగు చేతిలోను అతనియనుచరుల చేతులలోను రివాల్వర్లును కత్తులున్ను యున్నట్టును, వారు పోలీసువారిని యెదిరించినందున కొంత కొట్లాట జరిగినట్లును అందు పోలీసు వారికి గాయములైనట్లును తెలియుచున్నది. మరిముగ్గురిని నాందేడులో అరెస్టుచేసినారు.

(అ. ప్రె.)

మహాత్ముడు

శాస్త్రులకు పనికల్పించుట

గాంధిమహాత్ముని యెదుట శాస్త్రులవాదములు

—

ఇప్పుడు పూనాలో ఎల్లవాడలో సనాతనశాస్త్రులు అస్పృశ్యతనుగురించి మహాత్ముని యెదుట వాదములు చేయుచున్నారు. ఈసందర్భమున హరిజనులను దేవళములలోనికి రానీయవచ్చునని కొందరును రానీయకూడదని కొందరును సిద్ధాంతము లు చేయుచు రెండుపక్షములవారును శాస్త్రములే ప్రమాణములనుగ చెప్పుచున్నారు. ఈ విషయమై నిర్ణయమేమియు కుదురనందున గాంధిమహాత్ముడు కొన్ని ప్రశ్నలిచ్చి వాటికి రెండుపక్షములవారును తమసమాధానమునీయ వలయునని కోరినాడు. [illegible]

౧. శాస్త్రములలో అస్పృశ్యతను [illegible] యున్నది.

౨. [illegible] అస్పృశ్యులుగనే [illegible] రికి సరిపోవునా?

౩. శాస్త్రములు అస్పృశ్య [illegible] గ్రంథముల [illegible] నిర్ణయించుచున్న [illegible]

౪. ఎవరునాని [illegible] అస్పృశ్యతె [illegible]

౫. అస్పృశ్యులయెడ [illegible] ప్రవర్తనవిష యములను శాస్త్రము [illegible]

౬. అస్పృశ్యులు [illegible] దేవళములలోనికి [illegible] నచ్చునని శాస్త్ర [illegible] చెప్పుచున్నవి.

౭. శాస్త్రములెన్నివి?

౮. శాస్త్రములు ప్రమాణము లని చూపుట యెట్లు?

౯. శాస్త్రములలోని లక్షణములను గూర్చియు, వ్యాఖ్యానములందును గల్గు భిన్నాభిప్రాయములను పరిష్కరించుటెట్లు.

౧౦. [illegible] సిద్ధాంతకర్తలు?

[illegible] మహాత్ముడు ఉభయపక్షముల [illegible] ను విని తీర్మానము ప్రకటింపవలెనంటనే [illegible] మును ఉభయపక్షవాదములను మరియొకసంచికలో వివరముగా తెలుపగలము.

—

సత్యార్థప్రకాశము

[illegible] స్వామి దయానంద సరస్వతులవారి తెలుగు గ్రంథము [illegible] [illegible] [illegible] కొరకు. లేదా మరల [illegible]

దొరకు స్థలము:—

[illegible]
[illegible]
[illegible] హైద్రాబాదు

మా చందాదారులకు విజ్ఞప్తి

అయ్యా ఈసారి మా పత్రికా కార్యాలయ మందు పనిచేయువారిలో ఎక్కువమందికి ప్లేగు టీకాలు విధిగా వేయబడినందున వారు సక్రమముగా పనిచేయుటకు వీలుగాక పోయినందున, పత్రికయందు కొన్ని పుటలను తగ్గింపవలసి వచ్చినందుకు మీ క్షమాపణ వేడుచున్నాము.

సంపాదకులు

గోలకొండ పత్రిక

— ౧౩౪౫ ఫ బహమన్ ౨౭

శనివారము

మ. ఘ. వ. నిజాం సర్కారువారి కరుణ

శిస్తుల బరాయిందా

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు మరి యొకసారి తమకు తమ ప్రజలయందుగల అంతరాగ మును కార్యరూపమున వెల్లడించిరని తెలుప వచ్చును. పోయిన సంవత్సర మందువలెనే ఈ సంవత్సరము గూడ మన ప్రభుత్వమువారు అబీకస్తు భూమిపన్ను నందు పాతిక భాగము బరాయిందా యుంచుటకై తీర్మానించుకొనినట్లు మాకిగా తెలియుచున్నదని అతివిశ్వసనీయుడగు నొక విలేఖరి మాకు తెల్పుచున్నాడు. పోయిన సంవత్సరమున్ను ఇదేవిధముగా భూమి పన్నునందు పాతిక భాగమును బరాయిందా యుంచుటవలన భూమ్యాదాయ శాఖ వారికి సుమారు ౩౭ లక్షల వరకు లోటు గలిగెను ఇట్టిలోటును సహించి మరల నీసారి అబీకిస్తునందు నాల్గవ భాగమును బరాయిందా యుంచుటచే సర్కారువారు రైతుల కృతజ్ఞతకు పాత్రులు అయినారు.

ఈ విషయమును మొదట పలు జిల్లాలనుండి రైతులు గుంపులుగుంపులుగా వచ్చి తమ కష్టములను హైదరాబాదునందలి భూమ్యాదాయ శాఖాధికారులకు స్పష్టముగా మనవిచేసికొని యుండిరి. అడుగనిది అమ్మయైనను పెట్టదుగదా! ఇపుడు బరాయిందా నుంచిన విషయము భూమ్యాదాయ శాఖా కార్యదర్శిగారు తాలూకా అధికారులకు తెల్పుటయేగాక కిస్తు వసూలుకు పూర్వమే యీ విషయమును రైతులకు తెలియునట్లు జేయుటకు అహుకాములు పంపినారట. ఇదియు ప్రశంసనీయము. గ్రామోద్యోగులు తెలియక కిస్తు వసూలు చేయుదురేమోయని యిట్టి ఆజ్ఞ నలంకరింప బడినది.

ఇటు శిస్తులను బరాయిందా యుంచుట కొంతవరకు రైతులక్షేమిని తగ్గించినను వారి భారమును తగ్గించలేదు. ధరలు మరల తెప్పరిల్లుట సందేహాస్పదమై యుండ, రైతుల అప్పులస్థితి జాలిగొల్పుచుండ, భవిష్యత్తులో పారిపంట కొంతవరకు వారికి బరాయిందా యుంచిన శిస్తులను కట్టగలవా [illegible] లేకతో చెప్పజాలము. కావున [illegible] బరాయిందా యుంచిన భాగమును మాఫీచేయ గలరని నమ్ముచున్నాము.

మన ప్రభుత్వమువారు కరుణాహృదయులనినమ్మిన్నే మన రైతులు తమ చిక్కులను వారికి విన్నవించుట సాహసించినది. వారు ప్రభుత్వమువారిని ప్రేమించుచున్నారు గనుకనే వారివలన తమచిక్కులు తీరునని నమ్మినారు. అట్టివారికి భారము కలుగనీయకుండ పాలనము జరుపుట ప్రభుత్వము వారి ధర్మము.

అస్పృశ్యతా నివారణ యత్నములు

కొచ్చిను సంస్థానమునందు హరిజనులు యిండ్లు కట్టుకొనుటకై తమ యడవులనుండి ౧౦౦౦ [illegible] తీసికొనిచ్చిరి. హరిజనుల యోగక్షేమములను విచారించుటకును హరిజనులలో ప్రచారము చేయుటకును ఒక హరిజనుని ప్రత్యేకముగ [illegible] నియమింపవలెనని కొచ్చిను శాసనసభవారు [illegible] సర్కారువారును ప్రాజెక్టును వదుగ గా [illegible] ఒప్పుకొనలేదు కావున సర్కారువారును ఒప్పుకొనలేదు. అయినను యీవిషయమున ఎక్కువశ్రద్ధవహింపవలసినదని ప్రాజెక్టునకు ఉత్తరువొసగబడెను.

హరిజనుల యభివృద్ధికి యిండియాలో వినియోగించుటకై దక్షిణాఫ్రికాలోని [illegible] హిందూసంఘమువారు మాలవ్యాగారికి [illegible] రూపాయల విరాళము చెల్లించినారు.

డిశంబరు [illegible] తేదినాడు కేరళ బ్రాహ్మణసభవారు [illegible] యోగక్షేమసభవారు [illegible] హిందూసభ జేసిరి. గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానీయవలెనని జామొరినుగారికి [illegible] కేరళరాష్ట్రమందలి ప్రజలందరికి సమ్మతముగనుక హరిజనులను దేవళములోనికి రానివ్వునట్లు శాసించుటకు గవర్నరు జనరలుగారు ఒప్పుకొనవలెనని తీర్మానింపబడెను.

[illegible] శ్రీమతి ఉర్మిళాదేవి. దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు ఎనుబ డిశంబరు [illegible] తేదినాడు శ్రీ [illegible] దేవాలయములోనికి హరిజనులను గొనిచ్చిరి [illegible] పూజచేయ నిరాకరింపగా [illegible] పూజ ఎప్పటివలె సాగుచున్నది. డిసంబరు [illegible] వ తేదినాడు [illegible] అస్పృశ్యతా నిర్మూలన సంఘము హరిజనులను [illegible] దేవాలయములకు హరిజనులను పోనీయవలెనని తీర్మానించెను.

ఢిల్లీలో విద్యార్థులు డిశంబరు [illegible] వ తేదినాడు హరిజన సేవాసంఘమున కొకదాని నేర్పరచిరి.

ఎలూరులో కొందరు ప్రముఖులు గురువయ్యూరు దేవళములోనికి హరిజనులను రానీయవలెనని [illegible] మహాజనులు [illegible] మహాజనులు జామొరిను గారికి [illegible] పంపబడును.

బొంబాయిలో ఒకపెద్ద స్త్రీల సభ జరిగెను. సుబ్బరాయనుగారి బిల్లును గవర్నరు జనరలుగారు అనుమతించవలసినదనియు, తాము ౧౦౦౦౦ మంది సంతకములు చేసి గురువయ్యూరు దేవళమును హరిజనులకు తెరవవలసినదని మహాజరును జామొరినుగారికి పంపుచున్నామనియు, దేశమంతటను విస్తృత మహాజరు పంపవలెననియు తీర్మానించిరి.

డాక్టరు సుబ్బరాయనుగారి బిల్లును అనుమతిని వెంటనే యీయవలెనని సుగ్గొరు లేడీ సోషలు క్లబ్బువారు తెలిగ్రాము నువైస్రాయిగారికి పంపినారు.

కరాచి కాలేజినుండి ౭౦౬ మందియు కరాచిలో ౫౦౦౦ మందియు చేవ్రాలుచేసి గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానీయుమని ఒకమనవిని జామొరినుగారికి పంపిరి.

పడుచ్చేరిపోరు పట్టుపున్న సంతకములుచేసి గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానీయవలెనని నొకవిన్నపమును జామొరిను గారికి పంపిరి.

గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానీయవలెనని కోరుచు [illegible] దరఖాస్తును [illegible] కాలేజీవిద్యార్థులు [illegible] సంతకములుచేసి జామొరినుగారికి మహజరునంపిరి.

[illegible] పరిస్థితులను [illegible] జామొరినుగారికి విన్నపము పంపుచున్నారు.

శిస్తుల బరాయిందా

సర్కారువారి కరుణ

(ఒక విలేఖరి)

ప్రధానామాత్యులగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదరుగారి యాజ్ఞానుసారము, ధాన్యపు ధరలయందు తగ్గుట చేతను, రాష్ట్రము యొక్కయు, రైతులయొక్కయు ఆర్థిక సుస్థితిలనను, కష్టముల వలనను, ఈ సంవత్సరముగూడ గత వత్సరమువలెనే అబికిస్తు భూమిపన్నుయందు పాతిక భాగము బరాయిందా యుంచుటకై నిజాం ప్రభుత్వమువారు తీర్మానించు కొనినట్లు మాఫిగా తెలియుచున్నది.

ఇంతేగాక భూమ్యాదాయ శాఖ కార్యదర్శిగారు సూబేదారు సా॥ లకును, అవ్వలు తాలూకాదారు సా॥ లకును, భూమి పన్నునందు బరాయిందా నుంచిన విషయము తెలుపుచు కిస్తు వసూలుకు పూర్వము దేశీయులకీ విషయమును తెలుపుటకును, గ్రామోద్యోగులు దేని పొరపాటువలన దీనికి వ్యతిరిక్తముగా అమలు జరుపకుండునట్లు సరియగు శ్రద్ధ వహించుటకును అహుకాములు పంపిరనిగూడ తెలిసినది.

ప్రజా క్షేమాభిలాషులగు నిజాం ప్రభుత్వమువారు దేశస్థితిని గ్రహించి గత సంవత్సరము గూడ యీ విధముననే భూమి పన్నునందు పాతిక భాగమును బరాయిందా యుంచిరి. ఇందుచే భూమ్యాదాయ శాఖవారికి సుమారు ౩౭ లక్షల వరకు లోటుగలిగెను.

ఈ సంవత్సరము ప్రభుత్వమువారు సర్కారి పన్నునందు తగ్గించెదరో లేదోయను భీతిచే నిజాం రాష్ట్రమునందలి వివిధ జిల్లాల రైతులు భూమ్యాదాయ శాఖ తాత్కాలిక కార్యదర్శులగు ఏ. జె. టాస్కరు దొరగారికి తమ కష్టనిష్ఠురములు తెలిపికొనిరి.

ప్రభుత్వమువారు దేశముయొక్క స్థితిని గ్రహించి రైతుల యభివృద్ధికై వారికి సదుపాయములను గలిగించు చుండుటచే వారి ప్రజానురంజకత్వము తేటతెల్లమగుచున్నది. భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారు వ్రాసినట్లు ప్రజలకీ విషయము తెలుపబడినట్లులేదు. ఈ సుసమయోమును దేశీయులు వ్యర్థము చేసికొనకుండిన బాగుండును.

ఆంగ్లో ... సామయంత్రము తెనాలి ... [illegible]

తెనాలిపట్టణములో పెద్దమందిస్త్రీలు ... [illegible]

గాంధిమహాత్ముని ఉపవాసము

కాలనియతిలేక ఆపబడుట

జనవరి ౨ వ తేది ఉపవాసము చేయడు

శ్రీయుత కేలప్పనాయరుగారు రాజగోపాలాచారి గారును, కే. మాధవన్ నాయరుగారును గురువయ్యూరు దేవాలయసమస్యను గురించిచర్చించుట కై పూనాకు వెళ్లుచుండగా కేలప్పనాయని పత్రికావిలేఖరులు కొందరు ప్రశ్నించిరి. ఇండియా ప్రభుత్వము వారు డాక్టరు సుబ్బరాయనుగారి బిల్లును గురించి జనవరి ౧౫వ తేదిలోపల తమ యభిప్రాయము నొసగజాలమని అన్నందువలన జనవరి ౨వ తేదినాడు ప్రారంభింప దలచిన తన యుపవాసమును మానుట యుక్తము కాదనియు, అయినను మహాత్ముని దర్శించి వారి యభిప్రాయమును కనుగొన్న తరువాతగాని తన నిర్ణయము చెప్పజాలనని కేలప్పనుగారు ప్రత్యుత్తరమిచ్చిరి.

వారు ముగ్గురును డిశంబరు ౨౮వ తేదినాడు ఉదయమున ఎఱ్ఱవాడ జైలులో మహాత్ముని సందర్శించిరి. మొదటి దర్శనమయిన తరువాత వారు మరినాలుగు గంటలసేపు మహాత్మునితో సంభాషించిరి. వారిని సంభాషణల నిర్ణయమును గురించి అడిగినవారు వారివల్ల ఏమియు గ్రహింపజాలరి. మహాత్ముడుఉపవాసమును గురించి ఒక నిర్ణయమునకు వచ్చెననియు [illegible] సిద్ధరనియు మాత్రమే రాజగోపాలాచారిగారును వారి మిత్రులును నుడివిరి.

[illegible] మహాత్ముడు [illegible] ౨౯వ తేది [illegible] రాజగోపాలాచారిగారు [illegible] గురువయ్యూరు [illegible] కాలనియతి లేకుండా ఆపివేసినారు [illegible]. ఇందుకు కారణములు ౩౦వ తేది తెలుపబడునట. అయినను కొన్ని కారణములు ఊహింపబడుచున్నవి. సుబ్బరాయనుగారి బిల్లును గురించి ఇండియా ప్రభుత్వము [illegible] నిర్ణయమునకు వచ్చుటకు [illegible] కాలమును యీయవలయును. [illegible] గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానిచ్చు విషయమున [illegible] దేవాలయములోనికి [illegible] పొన్నాని తాలూకా [illegible] మున జూపుటవలన ప్రజలు జాగరూకతతో [illegible] నిర్మూలింపు విషయము [illegible] సహించుచున్నారని మహాత్ముడు [illegible] ఈ రెండుకారణములచేతను మహాత్ముడు జనవరి ౨వ తేదినాడు ఉపవాసము ప్రారంభించుటలేదని తలచినట్లు అనుకొనబడుచున్నది. ప్రజల యభిప్రాయము రాజప్రతినిధిగారిచే సుబ్బరాయనుగారి బిల్లుకు అనుమతినిప్పింపగల్గినంతవరకు విళంబింపవలయునని మహాత్ముడు తెలుపుచున్నాడు.

ఉపవాసము ఆపుటయన్నను పూర్తిగా వదలుట మాత్రముగాదు మరల యెప్పుడైనను ప్రజల ప్రయత్నములును శ్రద్ధయు హరిజనోద్ధరణ విషయమున సన్నగిల్లుచున్నవని మహాత్మునికి [illegible] వెంటనే [illegible] ఉపవాసమును [illegible]

[illegible] కేలప్పగారు [illegible] గా ఆపివేసినారు.

గురువయ్యూరు సమస్య

పొన్నాని ప్రజాభిప్రాయము

పొన్నాని తాలూకాలోనుండు గురువయ్యూరు దేవాలయప్రవేశార్హుల అభిప్రాయము సంపూర్ణముగా తెలిసినది. తాలూకా మొత్తము వస్తీ రమారమి [illegible] చదరపుమైళు. జనసంఖ్య [illegible] వీరిలో హిందువులు [illegible] మంది. వారిలో దేవాలయములోనికి రానీయబడువారు [illegible] మంది మాత్రమే. వీరిలో [illegible] మూరు ౩౦౧౫౦ మంది మెజరులు ఉండురు. ప్రచారకులు [illegible] మంది మెజారిటీని [illegible] చేసిరి. [illegible] మంది [illegible] నిరాకరించిరి. వీరందరు జామరిను గారికి సంబంధించిన వారు [illegible] భయపడిరి. [illegible] మంది ఓటు చేసిరి. ఓటు యిచ్చినవారిలో [illegible] మంది హరిజనులకు దేవాలయ ప్రవేశము నీయవచ్చునని మాటకు అనుకూలురైరి. [illegible] మంది ప్రతికూలురు అనగా ౧౦౦ కి ౭౭ మంది అనుకూలము. వోటుచేయుటకు నిరాకరించిన వారిని ప్రతికూలులుగా [illegible] లెక్కించినను ౧౦౦ కి [illegible] మంది మొత్తము ప్రతికూలురగుదురు. అనుకూలురు తటస్థులు కలిసి ౧౦౦ కి [illegible] మంది యగుదురు.

ఈ విషయములను కెపళరండము [illegible] కే. మాధవన్ నాయరుగారును, కేరళహరిజన సంఘాధ్యక్షుడగు [illegible] గోపాలమీనను గారును, సి. రాజగోపాలాచారిగారును కలిసియొక ప్రకటన [illegible].

[illegible]

[illegible]

[illegible] గోపాలస్వామి [illegible] కు లోనైన తేదినాడు [illegible] గోపాలస్వామి [illegible]

[illegible] విజయవాడ [illegible] నుండి [illegible] రాజమహేంద్రవరము [illegible] విశ్వసించిరి.

[illegible] డిశంబరు ౨౫వ తేదినాడు [illegible] ఆరెస్టు చేయబడిరి.

డిశంబరు ౨౬వ తేదినాడు విదేశ వస్త్రముల [illegible] ఇద్దరు పూర్వీలో అరెస్టు చేయబడిరి.

విదేశవస్త్రములను కొనవలదని ప్రకటించినందుకు [illegible] విధింపబడెను.

[illegible] అరెస్టు చేయబడిరి.

[illegible] వాలంటీరులను [illegible] శిక్షలు విధింపబడెను [illegible] కొట్టబడెను.

లాహోరు [illegible] కేసులో [illegible] కొందరు అరెస్టు చేయబడిరి. వారు డిశంబరు ౨౬వ తేదినాడు విడుదల చేయబడిరి.

[illegible] ఒక ఆటోమేటిక పిస్టలు [illegible].

[illegible] తేదినాడు [illegible] కాంగ్రెసు వాలంటీర్లు [illegible] చేయబడిరి.

[illegible] తేదినాడు విడుదల [illegible] అరెస్టు [illegible].

[illegible] విస్తవాద [illegible].

కౌన్పూరు [illegible] కేసులో కొందరు [illegible] రామగుప్త యు [illegible].

R[illegible] No. [illegible]5   RegNo.M.2185



Printed and published by [illegible] Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.